

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 30 డిసెంబర్ 2024 4


# సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు..





- ఏళ్ల తరబడి వేచి చూస్తున్న లబ్ధిదారులు
- రేషన్ కార్డులు లేక పథకాలు కోల్పోతున్న కుటుంబాలు
- విధి విధానాల రూపకల్పనలో ప్రభుత్వం

2లో..

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసే వారికి తీపి కబురు. త్వరలోనే రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు సివిల్ సప్లయ్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. వారం వ్యవధిలే కేబినెట్ భేటీ కానుండగా.. ఆ తర్వాత దరఖాస్తుల స్వీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు.

### కేసీఆర్‌ని రాజకీయంగా ఎదుర్కోలేకనే

## నా పైన, కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు

- మాది భయపడే రక్తం కాదు.. భయపెట్టే రక్తం
- మేము తప్పు చేయలేదు... భయపడే ప్రసక్తే లేదు
- గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి
- రానున్నది బీఆర్ఎస్ శకం... స్థానిక ఎన్నికల్లో సత్తా చూటుతాం
- నిజామాబాద్‌కు విచ్చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు
- ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

తమ పార్టీ అధినేత కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే తనపై, కేటీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి అక్రమ కేసులు పెడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని అన్నారు. "మాది భయపడే రక్తం కాదు.. భయపెట్టే రక్తం. మేము తప్పు చేయలేదు... భయపడే ప్రసక్తే లేదు.

(మిగతా 2లో)

## చదువులకు నిలయాలు శిశు మందిరాలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ రూరల్**



2లో..

## కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు

- ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణానికి తీవ్ర విద్యుత్ కొరత ఉన్న కారణంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ కామారెడ్డి పట్టణంలో ఉన్న సబ్ స్టేషన్ లపై ఎక్కువభారం పడటం వలన చుట్టుపక్కల గ్రామాలలో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి కరెంటు ఇవ్వడం ద్వారా కామారెడ్డి పట్టణానికి కరెంటు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని విద్యుత్ శాఖ అధికారుల ఆలోచనతో షబ్బీర్ అలీ విద్యుత్ శాఖ అధికారులతో (మిగతా 2లో)



# సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు.కుటుంబాలు వేరు పడిన వారు, పెళ్లిళ్లు చేసుకున్నవారు రేషన్ కార్డుల కోసం ఆశగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మంత్రి ఉత్తమ్ అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. సంక్రాంతి నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. సంక్రాంతి నుంచి దరఖాస్తుల స్వీకరణకు పౌరసరఫరాల శాఖ రెడీ అవుతోంది. ఈ మేరకు అర్హుల ఎంపికకు కస రత్తు చేస్తోంది. ఆదాయ పరిమితి, ఇతర అర్హతలపై అధికారులు కసరత్తు ప్రారంభిం చారు.రేషన్ కార్డులు జారీకి ఇతర రాష్ట్రాల్లో ఆదాయ పరిమితిని కూడా పరిశీలిస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి గతంలో ఉన్న మార్గదర్శకాల్లో మార్పుచేర్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఉన్న విధంగా కాకుండా ఆదాయ పరిమితి కొంత పెంచాలని అధికారులు ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. గతంలో రేషన్ కార్డుల మంజూరుకు ఆదాయ పరిమితి.. గ్రామీ ణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు కాగా.. పట్టణా లు, నగరాల్లో రూ.2 లక్షలుగా ఉంది. ఈ మొత్తా న్ని కొంత పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న వార్షిక ఆదాయ పరిమితిని రూ.10-20 వేల వరకు పెంచే ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. ఈ వారంలోపే రాష్ట్ర క్యాబినెట్ భేటీ కానున్నట్లు తెలిసింది. ఈలోగానే తాజా మార్గదర్శకాలను ఖరారుచేయనున్నారు.ప్రస్తుతం తెలంగాణలో 89.99 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. మొత్తం కార్డుల్లో 2.82 కోట్ల మంది లబ్దిదారులుగా ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు వచ్చిన దరఖాస్తుల్లో ప్రతిపాదిత లబ్దిదారుల సంఖ్య 26 లక్షలుగా ఉందని అన్నారు. కొత్తగా మరో 10 లక్షల కార్డులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో 10 లక్షల పైచిలుకు దరఖాస్తులు రాగా.. లబ్దిదారుల సంఖ్య 32 లక్షలుగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. తెలంగాణ కేబినెట్ భేటీ తర్వాత కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. మొత్తంగా సంక్రాంతి పండక్కి ముందో ఆ తర్వాతో ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే ఛాన్స్ ఉందని సివిల్ సప్లయ్ శాఖ అధికారులు తెలిపారు.

### కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే

# నా పైన, కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ఎన్ని కేసులు పెట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారు." అని తేల్చిచెప్పారు. రాజకీయ కుట్రలో భాగంగా అక్రమ కేసులతో జైలుకు వెళ్లి విడుదలైన తర్వాత తొలిసారి నిజామాబాద్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గజమాలతో జిల్లాకు స్వాగతం చెప్పారు. భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అక్కడి నుంచి వేలాది మంది ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా నిజామాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ కు చేరుకొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి అన్ని ఎదురించి వచ్చానననీ, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని... దేనికీ భయపడనని తేల్చిచెప్పారు. పోరాటం చేసి రాష్ట్రాన్ని తీసుకొచ్చిన వాళ్లం ..గట్టిగా నిలబడుతాం.. ప్రజల పక్షనా పోరాటం చేస్తామని పునరుద్ఘాటించారు. కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని, ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి చెప్పనవసరం లేదని అన్నారు. ముఖ్యమంత్రి పేరు మర్చిపోయినా, రైతులు భూములు ఇవ్వకపోయినా, సోషల్ మీడియాలో ప్రశ్నించినా, ప్రభుత్వాన్ని విమర్శించినా సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని చెప్పారు. బరువు ఎత్తుకొని బాధ్యత భుజాన వేసుకున్న వాళ్లకు ఓపిక ఉండాలని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. రాష్ట్రంలో పీపుల్స్ ఫ్రెండ్లీ పోలిసింగ్ పోయి... కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ వచ్చిందని, రాష్ట్రంలో పోలీసు జులుం నడుస్తున్నదని మండిపడ్డారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని విమర్శించారు. హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, గ్రామ గ్రామానా హామీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులను, కార్మికులతో పాటు అన్ని వర్గాలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఊరుకుంటే ప్రభుత్వం కదలదని, కాబట్టి ప్రతీ ఒక్కరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని, అందుకే తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేశారని, తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను మాయం చేసి తెలంగాణ ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించారని తెలిపారు. "మన తెలంగాణ తల్లి మనకు కావాలి. తెలంగాణ తల్లి మాదిరా... కాంగ్రెస్ తల్లి మీదిరా. మన పొట్టమీదనే కాదు... మన సంస్కృతిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తున్నది" అని వ్యాఖ్యానించారు. రాబోయేది గులాబీ జెండా శకమే... అందులో సందేహమే లేదని తేల్చిచెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని అన్నారు. బీఆర్ఎస్ సత్తాచాటి మళ్లొకసారి నిజామాబాద్ పవర్ ను సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్దన్, గణేష్ గుప్తా, జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువులకు నిలయాలు శిశు మందిరాలు

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ రూరల్**

సరస్వతి శిశుమందిరం 43వ వార్షికోత్సం సందర్భంగా ఏర్పాటు చేసిన శిశుమందిరం పూర్వవిద్యార్థుల మహా సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాదు లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సరస్వతి శిశు మందిరం అంటే సాక్షాత్తు సరస్వతి అమ్మవారే కొలువై ఉన్న ప్రదేశాలు అని విద్యతో పాటు సకల కలలకు పెట్టింది పేరు అని అన్నారు.భావి భారత పౌరులకు చదువులమ్మ తల్లి ఒడిలో విద్యతో పాటు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను భోదించే ఏకైక పాఠశాలలు శిశు మందిరాలన్నారు. విద్యార్థులను కేవలం చదువుకు మాత్రమే పరిమితం చేయకుండా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని భోదిస్తూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి



వికాసంలో జాతీయ పునర్నిర్మానము వైపు అడుగులు వేస్తున్న ఏకైక విద్యాసంస్థలు మన శిశు మందిరాలు అని ప్రశంసించారు.శిశు మందిరాలు ఏర్పడి అర్ధ శతబ్దం (50ఏళ్ళు ) అవుతున్న విద్యలో కాని విలువల్లో కాని ఎటువంటి మార్పు లేదని ,మొక్కగా ప్రారంభం అయి నేడు మహా వృక్షంల ఎదిగి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలబెట్టి వారిని జాతీయ పునరనిర్మాణంలో భాగస్వాములను చేయడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు.విద్యార్థి దశ నుండే విద్యార్థులకు విద్యతో పాటు శారీరక మానసిక ఉల్లాసం కోసం ఆటలు, వ్యాయామం, యోగ, సంగీతం కళాత్మక, నైతిక ఆధ్యాత్మిక సంస్కృతిని అందించడం జాతికి గర్వకారణం అన్నారు.క్రమ శిక్షణకు మారుపేరుగా శిశు మందిరం విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాలలో IAS, IPSలుగా, బిజినెస్ మాన్ లుగా, రాజకీయ నాయకులుగా ఎందరినో ఉన్నత స్థానాలలో నిలబెట్టి వారు ఎక్కడ ఉన్న ఏ స్థానంలో ఉన్న ఈ దేశం కోసం ధర్మం కోసం జాతీయ పునర్నిర్మానము కోసం వారిని కంకణ బద్దులుగా చేసిన ఘనత శిశుమందిరాలదే అన్నారు.శిశు మందిరాలలో విద్యను అభ్యసించడం అదృష్టంగా భావించి విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా,ఉన్నత లక్ష్యం సాధించే దిశగా లక్ష్యం చేరే వరకు విశ్రామించకుండా ఉన్నత శిఖరాలను అవరోధించి ఈ దేశ పునర్నిర్మానము లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు

(1పేజీ తరువాయి)

మాట్లాడి తన దృష్టికి వచ్చిన సమస్యలను పై అధికారులతో మాట్లాడి 33/11కెవి సబ్ స్టేషన్ తీసుకువచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో మాట్లాడి ఎన్పీడీసీఎల్ వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి తో మాట్లాడి 33 /11 కె.వి సబ్ స్టేషన్ కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో మంజూరు చేయించి నట్లు ఆయన తెలిపారు.దీనివలన కామారెడ్డి పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు ఎ లాంటి విద్యుత్ అంత రాయం లేకుండా ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని ఆయన తెలి పారు. 33 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలం కొరకు విద్యుత్ శాఖ అధి కారులు పరిశీలించారు.త్వరలో సబ్ స్టేషన్ పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు మూడు నెలల్లోపు సబ్ స్టేషన్ పూర్తవుతుందని ఆయన తెలిపారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రదేశాలలో మద్యంసేవించడం చట్టరీత్యా నేరం

**- ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి**

**సూర్య, కామారెడ్డి క్రైం**



ప్రొహిబిషన్ & ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి హన్మంత్ రావుఆదేశాల మేరకు నూతన సంవత్సరం సందర్భంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువతీ, యువకులు, చదువుల పైన శ్రద్ధ ఉండాలని, ఎలాంటి డ్రగ్స్, గంజాయి మొదలగు మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దన్నారు. అనుమతి లేని ప్రదేశాలలో మద్యం తాగినా, హోటల్స్ లో గానీ, దాబాల్లో గానీ, పబ్లిక్ ప్లేసులో తాగిన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఏదైనా విందులు ఉంటే ప్రొహిబిషన్& ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ముందస్తు సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవాలని,ఇతర రాష్ట్రాల మద్యంను కూడా తీసుకొని రావద్దని వస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని,నూతన సంవత్సరం సందర్భంగా ఎక్సైజ్ కామారెడ్డి జిల్లా నుండి నాలుగు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేసుల్లో పట్టు బడితే తగిన చర్యలు తీసుకోబడతాయని కామారెడ్డి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు..

## జనవరి 1వరకు నవీపేట్ ప్రధాన రైల్వే గేట్ మూసివేత

**సూర్య ఇందూర్**

మరమ్మత్తులు కొనసాగుతున్న దృష్ట్యా నవీపేట వద్ద గల 188 నెంబర్ లెవెల్ క్రాసింగ్ రైల్వే గేటును 2025 జనవరి 1వ తేదీవరకు మూసి ఉంచడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బి.శ్రీనివాస్ తెలిపారు. మరమ్మత్తు పనుల కారణంగా ఈ నెల 26 ఉదయం 7.00 గంటల నుండి రైల్వే గేటు మూసివేయబడినదని అన్నారు. ఈ నెల 30న రైల్వే గేటును తెరువాల్సి ఉండగా, అదనపు మరమ్మత్తు పనులు చేపడుతున్నందున రైల్వే గేటు మూసివేతను మరో రెండు రోజుల పాటు పొడిగించడం జరిగిందని అన్నారు. జనవరి 01 అర్ధరాత్రి అనంతరం రైల్వే గేటును తెరుస్తామని, రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించబడతాయని తెలిపారు. ప్రయాణికులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి, మరో రెండు రోజుల పాటు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నిజామాబాద్-బాసర మార్గంలో ప్రయాణించాల్సిన ద్విచక్ర వాహనదారులు కమలాపూర్, మహంతం, మొకనపల్లి, గుండారం మీదుగా, ఇతర వాహనదారులు కల్యాపూర్, సాటాపూర్, తడ్పిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ బి.శ్రీనివాస్ కోరారు.

## కామారెడ్డి పట్టణ జనరల్ స్టోర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కామారెడ్డి**





కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జనరల్ స్టోర్స్ అసోసియేషన్%డ% బుక్ సెల్లర్స్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగడం జరుగుతుందని, ఏకగ్రీవంగా సభ్యులు తీర్మానించడం జరిగింది.ఆసోసియేషన్ అధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాస్-గణేష్ జనరల్ స్టోర్స్ బుక్ సెల్లర్స్,ప్రధాన కార్యదర్శిగా-గంప సుధాకర్ తిరుమల జనరల్ స్టోర్స్ బుక్ సెల్లర్స్,కోశాధికారిగా గంప ప్రసాద్- కృష్ణ ప్రసాద్ బుక్ సెల్లర్స్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# నగరంలోని అన్ని డివిజన్‌ల అభివృద్ధికి కృషి చేస్తా

## - నూడా చైర్మన్ కేశ వేణు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

నూడా చైర్మన్ కేశ వేణు 7వ రామ్మూర్తి గోపి మరియు 8వ రమేష్ డివిజన్‌లో ఆధ్వర్యంలో గల ప్రజల ఆహ్వానం మేరకు రోటరీ నగర్‌లో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ నగర్ ప్రజలు పలు సమస్యలను కేశవేణు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ 7వ మరియు 8వ డివిజన్‌లో గల సమస్యలను డివిజన్ లోని ప్రజలతోపాటు కాంగ్రెస్ నాయకులతో చర్చించి వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల 7వ మరియు 8వ డివిజన్‌లలోనే కాకుండా నగరంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 7వ మరియు 8వ డివిజన్ తో



పాటు అన్ని డివిజన్లలో లోని అన్ని సమస్యలను పరిష్కరించి డివిజన్లను అభివృద్ధి చేస్తామని ఇందుకోసం సమస్యలను పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి డివిజన్లలో మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీల నిర్మాణం బీటీ రోడ్లు సిసి రోడ్లు విద్యుత్ దీపాలతో పాటు డివిజన్లో అవసరమైన చోట పార్కులను కూడా నిర్మిస్తామని ఆయన అన్నారు. నూడా చైర్మన్‌గా తాను కూడా ప్రత్యేక నిధులతో డివిజన్ లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. ఇక నుండి ప్రతి నగరంలోని ప్రతి డివిజన్ ను సందర్శించి డివిజన్ లోని ప్రతి సమస్య పరిష్కారానికి నూడా చైర్మన్ గా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్పొరేటర్ రామర్తి గోపి, ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్, 8 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రమేష్ తో పాటు 7 వడివిజన్ మరియు 8వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు 50 డివిజన్ అవిన్, కిషోర్, దేవదాస్, కిరణ్, రాజు, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

**- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్**

**సూర్య కామారెడ్డి**

నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా, నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు ప్రజా పరిపాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తుందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లు లేని వారికి, పూరి గుడిసెలో నివసించు వారికి, ఇల్లు దగ్ధమైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని అన్నారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ప్రలోభాలకు గురి చేస్తే, ఎవరు కూడా ప్రలోభాలకు గురి కావద్దని, ప్రజా ప్రభుత్వంలో ప్రలోభాలకు తావు లేదని, అలాంటి వారు ఎవరన్నా ఉంటే, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందకుంటే, ప్రజా ప్రతినిధుల దృష్టికిగాని, అధికారుల దృష్టికిగాని తీసుకురావాలని, మాలాంటి వారి దృష్టికి తీసుకువచ్చిన మేము ప్రభుత్వానికి తెలియజేసి న్యాయం జరిగేలా,కృషి చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద ఆదివారం నిజామాబాదుకు వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు జాగృతి జిల్లా యువ నాయకుడు జొన్నల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పూల బొకేను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత జాగృతి సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి సభ్యులు హరికృష్ణ, జొన్నల రవి, జొన్నల రాము అరవింద్ తదితరులున్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు ముందస్తు అనుమతి తప్పని సరి

**- ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ శాఖీర్ అహ్మద్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను, ఫంక్షన్ హాల్లో, నిర్వహించేందు కోసం ముందస్తుగా ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తప్పని సరి అని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ శాఖీర్ అహ్మద్ ఆదివారం తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ వి.సోమిరెడ్డి, కామారెడ్డి జిల్లా ఎక్సైజ్, సూపరింటెండెంట్ బి.హన్మంతు రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ఫంక్షన్ హాల్లో నిర్వహించే ఈవెంట్స్ కోసం ఎక్సైజ్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెూటల్స్, ధాబాల్లో సిట్టింగ్ లకు అనుమతి లేదని, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకు వచ్చిన,తరలించిన అట్టి మధ్యాన్ని పట్టుకుని సీజ్ చేసి, తీసుకు వచ్చిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతోందని ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ హెచ్చరించారు.

## ప్రధాని మోడీ మన్‌కి బాత్ వీక్షించిన నాయకులు

**సూర్య- బిక్కనూర్**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మాన్ కి బాత్ కార్యక్రమాన్ని మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామంలో గ్రామ బిజెపి అధ్యక్షుడు బుక్క నాగభూషణం ఇంట్లో పార్టీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేరువయ్యేందుకు మాన్ కి బాత్ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి, జిల్లా నాయకులు సిద్దు, గ్రామ బూత్ అధ్యక్షుడు పవన్, నాయకులు నవీన్ రెడ్డి, సాయి ప్రసాద్, అభిషేక్, హరేంద్ర, అరుణ్, కార్తీక్ నాయకులు ఉన్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**




రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ ప్రతినిధి సమీర్ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్పులు, ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు. లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజేందర్, సందీప్, యోగేష్ ఉన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ కు సన్మానం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 47వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ గారు గడిచిన గత 5 సంవత్సరాలుగా వార్డు ప్రజలకు 24 గంటలు నిరంతరాయంగా అందుబాటులో ఉంటూ సేవలు అందించిన సందర్భంగా ఈరోజు భారత్ రోడ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో భారత్ రోడ్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్దంశెట్టి రమణ గుప్తా, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సునీల్ ( కుబ్బి ) గుప్తా, కోశాధికారి కోడిశాల గంగాధర్ గుప్తా మరియు కార్యవర్గ సభ్యులు తాటిపల్లి రమేష్ గుప్తా, కోడిశాల ప్రభాకర్ గుప్తా, కోడిప్యాక బాలాజీ గుప్తా, ముప్పిడి ప్రశాంత్ గుప్తా, తృప్తి అనీల్ గుప్తా మరియు సంఘం సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్టీ పటిష్టతకు బూత్ అధ్యక్షులు కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



బిజెపి పార్టీ పటిష్టతకు గ్రామ స్థాయిలో బూత్ అధ్యక్షులు కృషి చేయాలని, బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మా రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సిద్దిరామేశ్వర నగర్ గ్రామ బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాగత మార్పుల్లో భాగంగా 125 బూత్ అధ్యక్షుడిగా పుట్నాల పవన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బూత్ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు సిద్దులు బూత్ అధ్యక్షుడిని సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కం పేట్ గ్రామానికి చెందిన గజ్జె శివమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుడు గ్రామానికి చెందిన మహ మ్మద్ సాజిద్ ఖాన్ అంత్యక్రియల ఖర్చులకు 2500 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## భవన నిర్మాణ కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించిన కామన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది

**సూర్య ఎల్లారెడ్డి**



పట్టణ కేంద్రంలోనీ బిందర్‌లో అధివారం భవన నిర్మాణ కార్మికులకు కామన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించారు, ఇందులో కార్మిక నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం,కార్మిక శాఖకు అందిస్తున్న సేవలను కార్మికులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేయించుకోవాలని, వాళ్లకు ఏదైనా సమస్య ఉంటే నాయకులకు తెలపాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ క్యాంప్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ నాయక్ జిల్లా కోఆర్డినేటర్ సాయన్న ఎల్లారెడ్డి మండల కార్మిక నాయకులు జిల్లా కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్ మేస్త్రి, బెల్దర్ తూకారాం, సంగమేశ్వర్ మేస్త్రి, గణేష్ మేస్త్రి, అబ్దుల్ రజాక్, జిల్లా ప్రచార కార్యదర్శి పాల్గొన్నారు.

## సీఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందించిన ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి,**



సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న సెల్ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఫోన్లను ఫిర్యాదుదారులకు ఆదివారం అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జా మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ధారం కృష్ణ మూర్తి, మాలి అశోక్, గుంటి గారి సురేందర్ కు చెందిన వివిధ రకాల మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారని ఫిర్యాదు చేయగా వీరి ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని ఇరువురు బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సెల్ ఫోన్లు అందజేశామని తెలిపారు.

## రాజన్న ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి అన్నారు. ఆదివా రం రాత్రి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ఆయన కుటుంబ సమే తంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు.

# చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులకు రిమాండ్

## - ఎస్సై బొజ్జ మహేష్

సూర్య ఎల్లారెడ్డి




చోరీ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష పడ్డట్లు ఎస్సై బొజ్జ మహేష్ ఆదివారం సాయంత్రం తెలిపారు. ఎస్సై బొజ్జ మహేష్ వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఆబేద్ హస్సేన్ ఈనెల 19వ తన బంధువుల ఇంటికి హైదరాబాద్ వెళ్లి తిరిగి 20 న తన ఏటీఎం కార్డ్ నుండి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు డబ్బులు డ్రా చేసినట్లుగా అతనికి మెసేజ్ రావడంతో ఎల్లారెడ్డిలోని తన ఇంటికి వచ్చి చూడగా ఇంటికి గల తలుపులు పగలగొట్టబడి ఉండి ఇంట్లోని బీరువా తలుపులు పగలగొట్టబడి ఉండి వస్తువులు చిందరవందరగా పడి ఉన్నవి. బీరువాలోని కొంత నగదు తో పాటు ఏటీఎం కార్డు దొంగలించబడినట్లు ఏటీఎం కార్డు ఉపయోగించి దొంగలు కొంత డబ్బును డ్రా చేసినారని ఆబెద్ హస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో ఒకరు గతంలో కొన్ని దొంగతనాలు మర్డర్ కేసులో నిందితుడిగా ఉన్న మెదక్ జిల్లాలోని తొగిట గ్రామానికి చెందిన మాచ బోయిన మహేష్, అతనితోపాటు నాగిరెడ్డిపేట మండలం లొంకలపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య అనే ఇద్దరు విచారణలో దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోవడంతో వారిని ఎల్లారెడ్డి లోని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఇద్దరు నిందితులకు రిమాండ్ విధించగా పోలీసులు వారిని జైలుకు తరలించినట్లు తెలిపారు.

# మాలల విస్తృతస్థాయి సమావేశం

సూర్య,భీమ్‌గల్



భీమ్‌గల్ మండల కేంద్రంలో మాల సంక్షేమ భవనంలో మాల సామాజిక వర్గ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ అంగరి ప్రదీప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాలల అస్తిత్వం ఆత్మగౌరవం ఐక్యత అభివృద్ధి కోసం మాల సమాజమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. జనవరి రెండవ తేదీన నిజామాబాద్ జిల్లాకు విచ్చేయుచున్న ఎస్సీ వర్గీకరణ అధ్యయనం కోసం ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ షామీమ్ అక్తర్ కమిటీ కి నిజామాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాల మాల ప్రజలు వచ్చి రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వినతులు ఇవ్వాలని సూచించారు. అనంతరం రాబోయే రోజుల్లో మాల సామాజిక వర్గానికి వ్యతిరేకంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్న రాజకీయ పార్టీలపై పోరాటానికి మాలలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భీమ్‌గల్, పరిసర 20 గ్రామాలలోని మాల యువతతో గ్రామ మరియు మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయ కులంతా ముక్తకంఠంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తీరుపై మండిపడ్డారు ఈ కార్యక్రమం లో మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బట్టు అనిల్, బీమా రవీం దర్, మేకల శ్రీనివాస్, చిత్తరి ఆనంద్, రామ్, డి సురేష్, బట్టు సునీల్, మొండి దినేష్, బద్దం రంజిత్, కునా రమేష్, రాహుల్, డి మురళి, బద్దం అవినాష్, మరియు వివిధ గ్రామాలకు చెందిన మాల యువత పాల్గొన్నారు.

# జనవరి 2న ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాక

సూర్య నాగిరెడ్డి పేట్

ఎస్సీ వర్గీకరణ అభిప్రాయ సేకరణ కోసం ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ జనవరి 2వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు రానున్నట్లు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డిపేట మండల గౌరవ అధ్యక్షుడు కుంటోల్ల యాదయ్య పత్రిక ప్రకటనలో తెలిపారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పైన అనేక పోరాటాలు చేస్తున్నటువంటి సందర్భాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణ పైన అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్నారన్నారు. ఈ సంద ర్భంగా జనవరి మొదటి వారంలో ఉమ్మడి నిజామాబాదు జిల్లాకు విచ్చేయుచున్న సంద ర్భంగా మాదిగ మాదిగ ఉప కులాలకు ఈ 30 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో జరిగినటువంటి అన్యాయాన్ని తెలియజేస్తూ వినతిపత్రం ఇవ్వడా నికి జిల్లా ఉమ్మడి జిల్లా నుంచి ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని మన బాధలు, మన ఆవేదనను ఏకసభ్య కమిషన్ కు తెలిపే విధంగా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల సభ్యులు వర్గీకరణ విషయమై తమ తమ అభిప్రాయాలను దరఖాస్తులను నిజామాబాద్ కలెక్టరేట్ లో ఆయనకు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారాలు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందు బాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులు గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, వైద్యులు షెడ్యూల్ కుల సంఘాల నాయకులు ఇతర ఉద్యోగులు, ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాల వారు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వినతి పత్రాలు అందజేయాలని కోరారు.

# జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నూతన జిల్లా కార్యవర్గం ఏర్పాటు

సూర్య కామారెడ్డి



జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేసినట్లు గౌరవాధ్యక్షులు ఉద్ది సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన జిల్లా కమిటీ ఏర్పాటుకై గౌరవ అధ్య క్షులు- ఉద్ది సాయిలు,ప్రధాన కార్యదర్శి సిరిగిరి తిరుపతి,ఎస్సీ 57 ఉపకులాల ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం పరశురాం, గార్ల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులుగా కొండపల్లి సాయిలు,ప్రధాన కార్యదర్శిగా సంకు పోచయ్య, కోశాధికారి పొన్నకంటినారాయణ,ఉపాధ్యక్షులు ఆనరాశి గిర్ని వెంకటి,మరియు కామారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా ఒంటెద్దు సంగమేష్, ప్రధాన కార్యదర్శిగా కళ్లెం రవి, కోశాధికారిగా ఇప్ప నవీన్ గార్లను ఎన్నుకోవడం జరిగినది.బేడ బుడగ జంగం కులస్తులంతా ఐక్య మత్యంగా ఉండాలని పిల్లల చదువులో ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రభు త్వం నుండి వచ్చే పథకాలు జంగాలు అనుభవించాలని, కోరుతూ ప్రతి ఒక్కరు జిల్లా బేడ బుడగ జంగం సంగంతో నడవాలని ఇట్టి కార్యక్రమములో కుల పెద్దలు నూనె పుల్లయ్య, కళ్లెం లక్ష్మీపతి,కడమంచి హనుమాన్లు, అల్లం శీను, కళ్లెం సాయిలు, పా నేటిచంద్రయ్య కోదండం సుమన్, కడమంచి పోలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మన్‌కి బాత్ వీక్షించిన నాయకులు

సూర్య- బిక్కనూర్

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మాన్ కి బాత్ కార్యక్రమాన్ని మండలంలోని సిద్దిరామేశ్వర్ నగర్ గ్రామంలో గ్రామ బిజెపి అధ్యక్షుడు బుక్క నాగభూషణం ఇంట్లో పార్టీ నాయకులు వీక్షించారు.

## ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్

సూర్య కామారెడ్డి

నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు పార్టీలకు అతీతంగా, కుల మతా లకు అతీతంగా, నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు ప్రజా పరిపాల నలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తుందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లు లేని వారికి, పూరి గుడిసెలో నివసించు వారికి, ఇల్లు దగ్గమైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని అన్నారు. ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ప్రలోభాలకు గురి చేస్తే, ఎవరు కూడా ప్రలోభాలకు గురి కావద్దని, ప్రజా ప్రభుత్వంలో ప్రలోభాలకు తావు లేదని, అలాంటి వారు ఎవరన్నా ఉంటే, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందకుంటే, ప్రజా ప్రతినిధుల దృష్టికిగాని, అధికారుల దృష్టికిగాని తీసుకురావాలని, మాలాంటి వారి దృష్టికి తీసుకువచ్చిన మేము ప్రభుత్వానికి తెలియజేసి న్యాయం జరిగేలా,కృషి చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

సూర్య- బిక్కనూర్

మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద ఆదివారం నిజామాబాదుకు వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు జాగృతి జిల్లా యువ నాయకుడు జొన్నల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పూల బొకేను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత జాగృతి సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి సభ్యులు హరికృష్ణ, జొన్నల రవి, జొన్నల రాము అరవింద్ తదితరులున్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు ముందస్తు అనుమతి తప్పని సరి

- ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ శాభీర్ అహ్మద్

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను, ఫంక్షన్ హాల్లో, నిర్వ హించేందు కోసం ముందస్తుగా ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తప్పని సరి అని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ శాభీర్ అహ్మద్ ఆదివారం తెలిపా రు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, కామారెడ్డి జిల్లా ఎక్సైజ్, సూపరింటెం డెంట్ బి.హన్మంతు రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ఫంక్షన్ హాల్లో నిర్వహించే ఈవెంట్స్ కోసం ఎక్సైజ్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. హెూటల్స్, ధాబాల్లో సిట్టింగ్ లకు అనుమతి లేదని, ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకు వచ్చిన,తరలించిన అట్టి మద్యాన్ని పట్టుకుని సీజ్ చేసి, తీసుకు వచ్చిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతోందని ఎక్సైజ్ సీఐ షాభీర్ అహ్మద్ హెచ్చరించారు.

## సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అందించిన ఎస్సై బొజ్జ మహేష్

సూర్య ఎల్లారెడ్డి,

సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న సెల్ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఫోన్లను ఫిర్యాదుదారులకు ఆదివా రం అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ధారం కృష్ణ మూర్తి, మాలి అశోక్, గుంటి గారి సురేందర్ కు చెందిన వివిధ రకాల మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారని ఫిర్యాదు చేయగా వీరి ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని ఇరువురు బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సెల్ ఫోన్లు అందజేశామని తెలిపారు.

## రాజన్న ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

సూర్య- బిక్కనూర్

రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, మండ లంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి అన్నారు. ఆదివా రం రాత్రి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ఆయన కుటుంబ సమే తంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సూర్య లింగంపేట్

లింగంపేట్ మండలంలోని పోల్కం పేట్ గ్రామానికి చెందిన గజ్జ శివమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుడు గ్రామానికి చెందిన మహ మ్మద్ సాజిద్ ఖాన్ అంత్యక్రియల ఖర్చులకు 2500 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అధైర్య పడొద్దు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.